
హైవే నెం.
13
Dracula Castle
శ్రీసుధామయి




ప్రకృతికి  చేతబడి చేసినట్టు నల్లటి తారురోడ్డు పాములా మెలికలు తిరిగిపోతోంది...

రోడ్డుకు రెండువైపులా దట్టమైన చెట్లు క్షుద్రశక్తుల  చేతిలో బంధీ అయినట్టు....

నిర్మానుష్యమైన ఒడ్డు..

దట్టంగా క్షణాల్లో  అలుముకున్న మేఘాలు  భయంగా హై వే నెం 13 ను చూస్తున్నాయి.

హైవే  నెం 13  ప్రారంభం కావడానికి ముందే చుట్టూ ఇనుపాముల్లా కంచె ...రోడ్డును బ్లాక్ చేస్తూ...ఇనుప స్తంభాలకు వేలాడదీసిన నల్లటి

బోర్డు...దానిమీద భయాన్ని సూచించే ఎరుపురంగు అక్షరాలు

హెచ్చరిక

హై వే నెం 13 రహదారిని మూసివేసి 14 వ రహదారి గుండా

వెళ్ళుటకు దారి మళ్ళించబడినది. అత్యన్తా ప్రమాదకరమైన ప్రాంతంగా

ప్రకటించబడినది.డ్రాక్యులా క్యాజిల్ ను సందర్శించడానికి అనుమతి

లేదు...ప్రమాదాన్ని కొనితెచ్చుకోవద్దు.

అన్న అక్షరాలు ప్రమాదం తీవ్రతను చెబుతున్నాయి.

ఆ ఇనుపకంచెను వాహనాలు వెళ్లే మేరకు తొలిగించారు.

***

ఇంకా మంచుతెరలు నగరాన్ని వదిలివెళ్ళక ముందే బాబా హోటల్

తెరుచుకుంది.

ఒక చిన్న పూరిపాక,

డెబ్బయేళ్ల బాబా నివాసం హోటల్ రెండూ ఒక్కటే,,,పేరుకు చాయ్

హోటల్ అయినా సమోసా ఉస్మానియా బిస్కెట్ అక్కడ దొరుకుతాయి.

బాబా కొడుకు మంచి సంపాదనపరుడే..అయినా కొడుకు దగ్గర

ఉండకుండా ఎప్పుడో కొనుక్కున్న ఈ పూరిపాకలో ఉంటున్నాడు.నగరం

అభివృద్ధి చెంది ఈ స్థలానికి డిమాండ్ పెరిగినా బాబా మాత్రం ఆ స్థలాన్ని

అమ్మలేదు .

అమ్మలాంటి స్థలం అంటాడు.తాను బ్రతికున్నంత వరకూ తనను తానే

పోషించుకోవాలనుకునే మనస్తత్వం.

బాయిలర్ లాంటి గిన్నెలో మరిగిన డికాషన్ ను పాలలో కలిపి కెటిల్ లోకి వంపాడు బాబా...బాబా చాయ్ ంటే చాలా ఫేమ్స్...అక్కడ దొరికే సమోసా బిస్కెట్ రుచి కూడా బవుంటుంది.ఏ మాత్రం మెత్తబడ్డా ..రుచి మారినా వాటిని పారేస్తాడు.

రాత్రి మిగిలిన సమోసా బిస్కెట్ పేదలకు పంచుతాడు.

ఎప్పుడూ ఫ్రెష్ గా వుండేవాటినే అమ్ముతాడు.

అందరూ బాబా అనే పిలుచుకుంటారు..

***

మెల్లిగా అటూఇటూ చూసి బాబా హోటల్ లోకి అడుగుపెట్టాడు రుషి .పూరిపాక బయట బెంచీలు వేసివున్నాయి.వాటిమీద ఒకరిద్దరు కూచోని పేపర్ చదువుతున్నారు.వయసు ఇరవైఐదు ముప్పై మధ్య ఉంటుంది.చదువు పిజి అయినా ఉద్యోగం..నిరుద్యోగమే....బాబా హోటల్ కు రెగ్యులర్ కస్టమర్....

మెల్లిగా లోపలి తొంగి చూసాడు..అప్పుడే వచ్చిన ఉల్లిపాయసమోసా వాసన నోరూరిస్తుంది.అసలే రాత్రి నంచి ఏమీ తినని ఖాళీ కడుపుకి అలా అలారమ్ మొదలైంది.

" గుడ్ మార్నింగ్ బాబా.." భయం భయంగానే విష్ చేసాడు

" వచ్చావా రుచి బేటా..సూర్యుడు వచ్చినా నువ్వింకా రాలేదేమిటా అని ఆలోచిస్తున్నాను " అన్నాడు బాబా సమోసాను గాజుజాడీలో సర్దుతూ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Highway+No+13**

* * *